## సీఎం రేవంత్‌తో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ భేటీ



సీఎం రేవంత్ రెడ్డికి విన్నవిస్తున్న రామగుండం ఎమ్మెల్యే, కార్పొరేటర్ పులెందర్

కోల్‌సిటీ, ఆగస్టు 18: ఇటీవలే విదేశీ పర్యటనను ముగించుకొని వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి నిధులివ్వాలని కోరారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.100కోట్లతో చేపట్టనున్న పనుల్లో భాగంగా కళా భవన్ నిర్మాణానికి రూ.4 కోట్లు కేటాయించాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు. వెంట కార్పొరేటర్ పులెందర్, గడ్డం సతీశ్ ఉన్నారు.

### సీఎం, మంత్రిని సన్మానించిన ఎమ్మెల్యే

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 18: విదేశీ పర్యటనను ముగించుకొని వచ్చిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబును ఆదివారం హైదరాబాద్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. మంత్రి శ్రీధర్‌బాబు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటించి తెలంగాణకు పెట్టుబడుల నిధులు రికార్డు స్థాయిలో మంత్రి తీసుకువచ్చారని పేర్కొంటూ మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

### టాలెంట్ టెస్ట్

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 18 : మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎస్బీ, క్రిస్టల్ గెస్ట్‌హౌస్‌లో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సుమారు 200 మంది పరీక్ష రాశారు. ఇక్కడ మౌలాన జమీల్, మౌలాన అబ్దుల్ హన్నాన్ తదితరులు పర్యవేక్షించారు.

### అనారోగ్య కారణాలతో ఒకరి ఆత్మహత్య



లచ్చయ్య (ఫైల్)

ధర్మారం, ఆగస్టు 18: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ లక్ష్మణ్ వివరాల ప్రకారం.. కటికెనపల్లికి చెందిన సామంతుల లచ్చయ్య (40) కొన్నేండ్లుగా చాతినొప్పి ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఇటీవల ఆయన కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు వెళ్లినా వ్యాధులు నయంకాలేదు. ఈ క్రమంలో శనివారం రాత్రి తన ఇంటి ఆవరణలో ఉన్న రేకుల షెడ్డులో ఉరేసుకున్నాడు. మృతుడి భార్య అమృత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా లచ్చయ్యకు భార్యతోపాటు 3నెలల బాబు ఉన్నాడు

## రెండు మోటర్ల ద్వారా కొనసాగుతున్న ఎత్తిపోతలు



ధర్మారం: 5,6వ మోటర్ల డెలివరీ సిస్టర్న్‌ల ద్వారా ఎగిసి పడుతున్న గోదావరి జలాలు

ధర్మారం, ఆగస్టు 18: ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్ లింక్-2 నుంచి 6వ ప్యాకేజీ ధర్మారం మండలం నంది మేడారంలోని నంది పంప్ హౌస్ నుంచి గోదావరి జలాల ఎత్తిపోతలు గత నెల 27వ తేదీ నుంచి కొనసాగుతున్నాయి. వేమునూరు వద్ద గేట్లు ఎత్తడంతో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి జలాలు గ్రావిటీ కాల్వ నుంచి జంట సొరంగాల ద్వారా నంది పంప్ హౌస్‌లోని సర్జిపూల్‌కు చేరుకుంటున్నాయి. కొన్ని రోజుల నుంచి ఒకే మోటర్ 5వ నంబర్ ద్వారా నీటి ఎత్తిపోతలు కొనసాగించిన నీటి పారుదల శాఖాధికారులు తాజాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మధ్నాహ్నం 12 గంటల సమయంలో 6వ నంబర్ మోటర్‌ను ఆన్ చేశారు. ఆదివారం 5,6 మోటర్ల ద్వారా నీటి ఎత్తిపోతలను కొనసాగించారు. దీంతో 2 మోటార్ల ద్వారా 6,300 క్యూసెక్కుల చొప్పున నీటిని నంది రిజర్వాయర్‌లోకి పంపింగ్ చేస్తున్నారు. దీంతో రిజర్వాయర్ 10 గేట్లు ఎత్తడంతో గ్రావిటీ కాల్వ ద్వారా 7,8 ప్యాకేజీలోని జంట సొరంగాల ద్వారా జలాలు కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని గాయత్రీ పంప్‌హౌస్‌కు తరలి అక్కడి నుంచి బాహుబలి మోటర్లను ఆన్ చేయడంతో అదే పరిమాణంలో శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి తరలివెళ్తున్నాయి.

## పడకేసిన పారిశుధ్యం..రోగాల భయం

- విజృంభిస్తున్న విష జ్వరాలు
- ఇప్పటికే పలువురి మృత్యువాత



జ్వరంతో మరణించిన కూనారపు రాజు (ఫైల్)

ధర్మారం,ఆగస్టు18: పల్లెల్లో పారిశుధ్యలోపంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా విష జ్వరాలు వ్యాపిస్తుండడం, ఇప్పటికే పలువురు మృత్యువాత పడడం ఆందోళన కలిగిస్తున్నది. పత్తిపాకలో నెలరోజుల నుంచి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి. డెంగ్యూ లక్షణాలతో వీఆర్ఏ రాజ్ మహ్మద్ మరణించాడు. కొత్తూరులో ఇద్దరు డెంగ్యూ బారినపడగా కరీంనగర్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దొంగతుర్తి, ధర్మారంలో చాలమంది జ్వరంతో బాధపడుతున్నారు. దొంగతుర్తికి చెందిన కూనారపు రాజు (32) జ్వరం బారినపడి కరీంనగర్ దవాఖానలో చేరాడు. నయం కాకపోవడంతో డాక్టర్ల సిఫారసు మేరకు ఈనెల 16న రాత్రి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున మరణించాడు. ధర్మారంలోని రామాలయం వీధి లో గోపులాపురం రాంచరణ్ (11)కు జ్వరం సోకడంతో శనివారం నంది మేడారం పీహెచ్‌సీకి తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. డాక్టర్ సుస్మిత సిఫారసు మేర కు అదేరోజు రాత్రి హైదరాబాద్‌లోని రెయిన్‌బో ద వాఖానలో చేర్పించారు. కాగా జ్వరాల నియంత్రణపై కలెక్టర్ దృష్టిపెట్టాలని మండలప్రజలు కోరుతున్నారు. పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, డ్రైనేజీల్లో ఫాగింగ్ చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీసీ సదస్సును విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

పెద్దపల్లి, ఆగస్టు18: ఈనెల 20న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ సదస్సులో బీసీ బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మ హాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరి యాదవ్ కో రారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సదస్సుకు యాదవ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కులగణన చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలోఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకుడు బైకాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, కార్యదర్శి ఎలుక కొమురయ్య యాదవ్, జంగ మహేందర్ యాదవ్, పరశురాములు యాదవ్ పాల్గొన్నారు.

### బీసీల ఐక్యవేదికకు తరలిరండి

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 18: ఈనెల 20న పెద్దపల్లిలో జరిగే బీసీ సదస్సుకు మండలంలోని బీసీ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కాల్వశ్రీరాంపూర్‌లో బీసీ సంఘం నాయకులు ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, బీసీ ఓట్లతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, జేఎన్‌టీయూ రాష్ట్ర కన్వీనర్ స్వామి వివేక్‌పటేల్, నాయకులు రవీందర్, దేవేందర్, దేవయ్య, నూనేటి కుమార్, ఒడ్నాల శ్రీనివాస్, మహేందర్, శంకర్, కుమార్, రవి, కిరణ్, సతీశ్, నవీన్, సారయ్య, రాయమల్లు ఉన్నారు.

### బీసీలు రాజ్యాధికారం దిశగా సాగాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 18: జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషన్స్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎస్‌జె శ్యాంసన్ అన్నారు. ఆదివారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆవరణలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐఎల్‌పీఏ ఆధ్వర్యంలో ఈ నెల 25న హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ అడిటోరియంలో నిర్వహించే ఓబీసీ న్యాయవాదుల సదస్సును విజయవంతం చేయాలని ఆయన సదస్సు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐఎల్‌పీఏ నాయకులు నరేందర్, మహేశ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీశ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బీసీ న్యాయవాదులు మురళీధర్ యాదవ్, పుర్మా శ్రీనివాస్, కుమార్, తదితరులున్నారు.

## దళితుల హక్కుల కోసం పోరాటం



సమావేశంలో ఏఐటీయూసీ నేతలు

గోదావరిఖని, ఆగస్టు 18: దళితుల హక్కుల కోసం పోరాడతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం అన్నారు. ఆదివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటీయూసీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఇటీవల బస్టాండ్ కాలనీలో జనగామ స్వప్నపై జరిగిన సంఘటన దురదృష్టకరమని ఖండించారు. ఈ విషయంలో ఏఐటీయూసీని ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ దళిత మహిళను అవమానించినట్లు చిత్రీకరించడం తగదన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు సంకె అశోక్, నేతలు రంగు శ్రీనివాస్, సురేశ్, ఎంఏ గౌస్, మద్దెల దినేశ్, పెర్క మహేందర్, శ్రీనివాసరావు, చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, మనాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి ఉన్నారు.

### ఆరోపణలు నిరూపించాలని..

తనపై హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ చేసిన ఆరోపణలు నిరూపించాలని ఏఐటీయూసీ నేత మడ్డి ఎల్లాగౌడ్ బస్టాండ్ కాలనీ రోడ్డుపై బైఠాయించారు. స్వప్న విషయంలో వాస్తవాలు తెలుసుకోకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు.











